

నాగులపల్లిలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డికి బీఆర్‌ఎస్ శ్రేణుల స్వాగతం



మూసాపేట్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న వృద్ధులు

# కాంగ్రెస్, బీజేపీ చేసిందేమీ లేదు

- బావుల వద్ద మోటర్లకు మీటర్లు పెట్టాలని కేంద్రంలోని బీజేపీ తెలంగాణపై ఒత్తిడి
- రైతు రుణమాఫీపై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ రైతు వ్యతిరేఖ పార్టీ
- ఎవరికి ఓటు వేయాలో ప్రజలే తేల్చుకోవాలి..
- నాగులపల్లిలో భూములు కోల్పోయిన రైతులకు ఇండ్లను కట్టిస్తాం
- ఎన్నికల ప్రచారంలో నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి
- ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం: నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మూసాపేట్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డికి అభివాదం చేస్తున్న మహిళలు



మూసాపేట్‌లో సునీతారెడ్డిని ఆలింగనం చేసుకుంటున్న వృద్ధురాలు

నర్సాపూర్, నవంబర్5: తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, బీజేపీలు చేసిందేమీ లేదని, చేయాల్సింది కూడా ఏమి లేదని బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాగులపల్లి, మూసాపేట్, పెద్దచింతకుంట, చిన్నచింతకుంట గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి బీఆర్‌ఎస్ విజయానికి తోడ్పడతామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చి తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతు రుణమాఫీని ఆపారని, కాంగ్రెస్ పార్టీ రైతుల వ్యతిరేఖ పార్టీ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకులను పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందని, బావుల వద్ద మోటర్లకు మీటర్లు పెట్టాలని బీజేపీ ఒత్తిడి చేస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మీటర్లు పెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తుంటే బీజేపీ మాత్రం మీటర్లు పెట్టాలని భావిస్తుందని ఎవరికి ఓటు వేయాలో ప్రజలే తేల్చుకోవాలని సూచించారు. బీఆర్‌ఎస్ హయాంలో ఎన్నో రోడ్లు వేశామని, గెలిపిస్తే ఇంకా వేస్తామని వెల్లడించారు. నాగులపల్లిలో కాళేశ్వరం కాలువ కోసం భూములు కోల్పోయిన రైతులకు ఇండ్లను కట్టిస్తామని హామీ ఇచ్చారు.

## కులం, వర్గం పేరుతో వస్తున్నారు జాగ్రత్త: ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు కులం, మతం, వర్గం పేరు చెప్పుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో కులం, మతం, వర్గం అనే తేడా లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందాయని గుర్తుచేశారు. ఈటల రాజేందర్ ముదిరాజ్ అని చెప్పుకుంటున్నాడు, వారి కుటుంబ సభ్యులు మాత్రం రెడ్డిలు అని చెప్పుకుంటున్నారు, ఇదెక్కడి చోద్యం అని విమర్శించారు. యాదవ సోదరులకు గొర్రెలను పంపిణీ చేశామని ఇతర పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. బీజేపీ అభ్యర్థి మురళీయాదవ్‌కు జిల్లా పరిషత్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పదవులను ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ గౌరవించాడని నేడు కులం పేరుతో ఓట్లు అడుగుతున్నాడని ఎద్దేవా చేశారు.

కర్ణాటకలో 5 గంటల మాత్రమే విద్యుత్ ఇస్తున్నారని, తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ఓటు ఎవరికి వేయాలో ప్రజలు ఆలోచించాలన్నారు. గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు అయ్యాయని, కాంట్రాక్టర్లు ముందుకు రాకా పనులు ఆగిపోయాయని అధికారంలోకి రాగానే పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అత్యధిక మెజార్టీతో సునితాలక్ష్మారెడ్డిని గెలిపించి గ్రామాలను ఇంకా అభివృద్ధి చేసుకోవాలని, దళితబంధు, బీసీబంధు పథకాలను అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికీ అందిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, సర్పంచులు లావణ్యారవి, సేనాధిపతి, శివకుమార్, సురేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ వెంకటనర్సిగరావు, ఎంపీటీసీ మేఘమాలకిషన్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీధర్‌గుప్తా, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



మూసాపేట్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



చిన్నశంకరంపేట: చందాపూర్‌లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తున్న జడ్పీటీసీ మాధవి

## కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం తథ్యం

- బీఆర్‌ఎస్‌కే అన్ని వర్గాల మద్దతు: జడ్పీటీసీ మాధవి

చిన్నశంకరంపేట, నవంబర్ 5: ప్రజలందరూ సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని, గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని జడ్పీటీసీ పట్లోరి మాధవి అన్నారు. ఆదివారం మండలంలోని చందాపూర్‌లో మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాధవి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్‌ఎస్ పార్టీకే ఉందన్నారు. ప్రచారానికి ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నారన్నారు. బూత్ స్థాయి నాయకులు ప్రతి ఓటరును కలిసి బీఆర్‌ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో వివరించాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పడాల రమాదేవి, బండెల్ల జ్యోతి, సుధాకర్ నాయక్, రమేశ్ రాజు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ పార్టీలోకి యువకులను ఆహ్వానిస్తున్న రాజు

## 20 మంది యువకులు బీఆర్‌ఎస్ చేరిక

చిన్నశంకరంపేట, నవంబర్5: ఆదివారం చిన్నశంకరంపేట మండలంలోని శాలిపేటకు చెందిన 20 మంది యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా, వారికి మండలశాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు చెప్పే మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోచయ్య ఎం.వెంకటేశం తదితరులు ఉన్నారు.

## అతిథి అధ్యాపకులకు దరఖాస్తులు

- రామాయంపేట, నర్సాపూర్ డిగ్రీ కళాశాలలో ఖాళీలు

రామాయంపేట, నవబంర్ 5: మెదక్ జిల్లాలోని నూతనంగా ఏర్పడిన రామాయంపేట డివిజన్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైనవారు దరఖాస్తులను మెదక్ డిగ్రీ కళాశాల లో నేరుగా అందజేయాలని రామాయంపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో నెట్/సెట్, పీహెచ్‌డి కలిగి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు పీజీలో 50 శాతం, బీసీలకు 55 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు 8వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తులను మెదక్ డిగ్రీ కళాశాలలో అందజేయాలని, 9వ తేదీన ఇంటర్వ్యూలు ఉంటాయని ఆయన వెల్లడించారు.

## ఆటో డ్రైవర్ అదృశ్యం

శివ్వంపేట, నవంబర్ 5: ఆటోడ్రైవర్ అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రవికాంత్‌రావు కథనం ప్రకారం.. చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన కర్రె బాబు (28) గత కొంతకాలంగా ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బాబు అక్టోబర్ 31వ తేదీన ఉదయం ఆటో (టీఎస్ 35టీ 5185)ను తీసుకొని ఇంటినుంచి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగిరాకపోవడంతో రాత్రి 8 గంటల సమయంలో అతని భార్య ఫోన్ చేయగా, ఆటో కిరాయికి వెళ్లానని, ఉదయం ఇంటికి తిరిగివస్తానని చెప్పినట్లు తెలిపారు. తర్వాత బాబుకు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చిందని, అప్పటి నుంచి బాబు ఆచూకీ కోసం బంధువుల దగ్గర, స్నేహితుల ఇండ్ల వద్ద, తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకీ లభించకపోవడంతో బాబు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికాంత్‌రావు వెల్లడించారు.



అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మూసాపేట బీజేపీ యువమోర్చా నాయకులు

## బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ నుంచి చేరిక

నర్సాపూర్, నవంబర్ 5: మూసాపేట్ గ్రామం బీజేపీ పార్టీకి చెందిన యువమోర్చా నాయకులు బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆదివారం మూసాపేట్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి చెందిన శేఖర్, సాయి, కిరణ్, మహేశ్, హరిప్రసాద్, రాంచందర్, కృష్ణ, శివ, శ్రీధర్, వంశీ తదితరులు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని, పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సునీతాలక్ష్మారెడ్డి విజయానికి తోడ్పడతామని యువకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్యరవి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిన గిరిజనులు

కొల్చారం/చిలిపిచెడ్/శివ్వంపేట, నవంబర్ 5: నర్సాపూర్‌లో ఆదివారం జరిగిన గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి కొల్చారం మండలంలోని పలు తండాల నుంచి బంజారాలు తరలివెళ్లారు. సీతారాంతండా, తుక్యాతండా, కుడిచెర్వుతండా, వసురాంతండాల నుంచి బంజారాలు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సీతారాంతండా సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ ఉప సర్పంచులు వినోద్ నాయక్, శోభ శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు రాంచెందర్ నాయక్, జగన్నాయక్, లంబాడి శ్రీను, నార్సింగ్, కిషన్ నాయక్, రెడ్యా నాయక్, శ్రీనివాస్ నాయక్, లక్ష్మన్ నాయక్, శ్రీధర్ నాయక్ తదితరులున్నారు.

☛ నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన 'గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి' బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. సమావేశానికి రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ రానున్న నేపథ్యంతో ఆదివారం చిలిపిచెడ్ మండలం నుంచి చిట్కుల్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. బద్రియ తండా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దుర్గానాయక్, కుణ్యానాయక్, చిట్కుల్ గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నారాగౌడ్, యువ నాయకుడు నాన్‌రెడ్డిగారి వెంకట్‌రెడ్డి, గిరిజన నాయకులు తరలివెళ్లారు.

☛ నర్సాపూర్ పట్టణం చాముండేశ్వరీ గార్డెన్‌లో నిర్వహించిన బంజారా, గిరిజనుల ఆత్మీయ సమ్మేళనానికి శివ్వంపేట మండలం నుంచి బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌తో పాటు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి హాజరుకాగా మండలానికి చెందిన గిరిజనులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ రవినాయక్, సర్పంచులు శ్రీనివాస్‌గౌడ్, సోని రవినాయక్, చెన్నానాయక్, ఆంజనేయులు, రాజునాయక్, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, యాదాగౌడ్,గోవింద్‌నాయక్, తుక్యానాయక్, సూర్యం చౌహాన్, విజయ్‌సింగ్, రాజేందర్‌నాయక్, మదన్‌లాల్, సురేశ్‌నాయక్ తదితరులు తరలివెళ్లారు.